# SML GOVERNMENT DEGREE COLLEGE, YEMMIGANUR

## 5.2.1.1 Placements additional information 2021-22




S.M.L.G.D.C Y.G.R A.S.P.F.F-99
S.M.L G.D.C Y.G.R ASPFF-99
L.G.D.C Y.G.R ASPFF-98


"Strength is Life, Weakness is Death."
Preparation of two Column Cashbook
Happy Holiday
tommorow
Shivarathri

## 28న మెగా జాబ్‌మేళా

ఎమ్మిగనూరుటౌన్: స్థానిక శ్రీమహాయోగి లక్ష్మమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 28న మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ మహాబుబ్‌బాష శుక్రవారం తెలిపారు. మరిన్ని వివరాలకు 97059 98056 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

సాక్షి Sat, 26 February 2022
https://epaper.sakshi.com/c/

# ఎస్ఎంఎల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

**పెద్దకడబూరు, ఫిబ్రవరి 26 (జనవాదం) :**

ఎమ్మిగనూరు శ్రీ మహాయోగి లక్ష్మమ్మ అవ్వ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 28న అనగా సోమవారం ఏపీఎస్ఎస్ డీసీ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి విన్సెంట్ శనివారం విలేఖరులకు తెలిపారు. ఈ జాబ్ మేళాను ఎమ్మిగనూరు పరిసర ప్రాంతాలతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో బహుళ జాతీయ కంపెనీలైన కియా మోటార్స్, టాటా స్కై, భారత్ ఎఫ్ఐహెచ్, బీఎంఎస్ సెక్యూరిటీ, జియో మార్ట్, నారాయణ స్కూల్స్ వంటి కంపెనీల ప్రతినిధులు పాల్గొని తమకు అవసరమైన ఉగ్యోగులను ఎంపిక చేసుకొంటారని స్పష్టం చేశారు. దీనికి జిల్లాలోని పదవ తరగతి , ఇంటర్మీడియట్, ఐటీఐ , డిగ్రీ , డిప్లొమా, బి.టెక్ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. దీనిలో కియా మోటార్స్ కంపెనీలో టెక్నీషియన్స్ కొరకు మరియు భారత్ ఎఫ్ఐహెచ్ కంపెనీలో మొబైల్ అసెంబ్లర్ / సూపర్ వైజర్ ఉద్యోగాల కొరకు ( మహిళలు మాత్రమే అర్హులు ), టాటా స్కై కంపెనీలో ప్రమోటార్స్ గా పనిచేయుటకు, బిఎంఎస్ సెక్యూరిటీస్ కంపెనీలో కర్నూలు దగ్గరలోని సోలార్ ప్లాంట్ లో సెక్యూరిటీ గార్డ్స్ గా పనిచేయుటకు, జియో మార్ట్ లో కస్టమర్ సేల్స్ ఆఫీసర్ గా, నారాయణ స్కూల్స్ నందు పీఆర్వోలుగా పనిచేయుట కొరకు ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. ఈ జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు 18 నుండి 28 సంవత్సరాలలోపు వయస్సు కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఇందులో సెలెక్ట్ అయిన అభ్యర్థులకు రూ. 10,000 నుండి 18000 వరకు జీతం ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు జాబ్ మేళాలో పాల్గొనాలని కోరారు. ఇతర వివరాలకు 9010003132, 9705998056 ఫోన్ నెంబర్లను గానీ (లేదా ) సంప్రదించగలరు.

# ఎస్ఎంఎల్ ప్రభుత్వ కళాశాలలో జరిగిన జాబ్ మేళాకి విశేష స్పందన

**పెద్దకడబూరు, ఫిబ్రవరి 28 (జనవాదం) :**

ఎమ్మిగనూరులోని శ్రీ మహాయోగి లక్ష్మమ్మ డిగ్రీ కళాశాలలో ఏపీఎస్ఎస్ డీసీ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. స్కిల్ కనెక్ట్ డ్రైవ్ కి 220 మంది యువతీ, యువకులు హాజరైయ్యారు. ఇందులో 86 మంది వివిధ కంపెనీలకు ఎంపికైయ్యారు. ఈ జాబ్ మేళాలో బహుళ జాతీయ కంపెనీలైన కియా మోటార్స్, టాటా స్కై , భారత్ ఎఫ్ఐహెచ్, బీఎంహెచ్ సెక్యూరిటీ, జియో మార్ట్, వినూత్న ఫెర్టిలైజర్స్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాలో జిల్లాలోని పదవ తరగతి , ఇంటర్మీడియట్, ఐటిఐ , డిగ్రీ , డిప్లొమా, బి. టెక్ పూర్తి చేసిన అభ్యర్థులు ఇంటర్వ్యూలకు వచ్చారు. అంతకు ముందు జరిగిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహబూబ్ బాషా మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులు ఏపీఎస్ఎస్ డీసీ ఆధ్వర్యంలో జరిగే జాబ్ మేళాను సద్వినియోగ పరచుకోవాలని పిలుపునిచ్చారు. జాబ్ మెళా ద్వారా ఉపాధి పోంది తమ కుటుంబానికి ఆసరాగా నిలవాలని కోరారు. అనంతరం కళాశాల ప్లేస్ మెంట్ ఆఫీసర్ న్యూటన్ రాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్లేస్ మెంట్ అధికారి హరికృష్ణలు కంపెనీ ప్రతినిధులతో కలిసి జాబ్ మేళాలో ఎంపికైన 86 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సూపరింటెండెంట్ మద్దిలేటీ, కళాశాల ఐకేసీ కో ఆర్డినేటర్ సుశీలమ్మ, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ కో ఆర్డినేటర్లు దస్తగిరి, సాయితేజ, శ్రీనివాస్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



X. Mahaboob Basha

**PRINCIPAL**

S.M.L.Govt. Degree College

YEMMIGANUR Kurnool (Dist.)